అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 10 జూన్ 2023 పేజీలు : 04



సారా అమ్మకం దారులకు చెక్కు అందచేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్, ఎస్పి శ్రీనివాసరావు

# సారా అమ్మకందారులతో సమావేశం

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 9 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్ సమావేశమందిరంలో శుక్రవారం నాటుసారా తయారీ అరికట్టుటకు ప్రత్యామా ్నయ జీవనోపాధి కల్పించడానికి నాటు సారా తయారీదారులతో జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి 12 మండలాలైన ఆత్మకూరు, బెలుగుప్ప, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, కంబదూరు, పామిడి, రాయదుర్గం, శింగనమల, తాడిపత్రి, వజ్రకరూరు, యాడికి మండలాల్లోని సారా అమ్మకందారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో 121 మంది లబ్దిదారులకు వివిధ జీవనోపాధి కల్పనకు బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, ఉన్నతి, ముద్ర, సిఐఎఫ్ ద్వారా ఒక కోటి లక్ష ఇరవై నాలుగు వేల రూపాయలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్‌పి రామకృష్ణ, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, ఎల్‌డిఎం సత్యరాజు,మెప్మాఅడిషనల్‌సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో కనీస మౌళిక సదుపాయాలను మెరుగుపరచండి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



సమీక్షా సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 09, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల యందు కనీస మౌళిక సదుపాయాలను మెరుగుపరచాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని



హాజరైన సంబంధిత అధికారులు

స్పందన సమావేశభవనం నందు ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ శాఖల అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 12వ తేదిన వసతిగృహాలు పునఃప్రారంభం అవుతున్నందున రెండు రోజుల్లో పరిశుభ్రం చేయాలని, ముఖ్యంగా హెచ్‌డబ్ల్యూఓ లు ప్రధాన కార్యస్థానాల కేంద్రంలోనే నివాసముండాలని, సంబంధిత వసతి గృహ అధికారులందరూ తమ చిరునామా జాబితాను వారం రోజుల్లోగా తనకు ఆయా సంక్షేమ వసతి గృహాల జిల్లా అధికారులందరికీ సమర్పించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం వహించరాదన్నా రు. తాను క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని, హాస్టల్లో ఆకస్మిక తనిఖీల సమయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సస్పెండ్ క్రిమినల్ కేసునమోదు లాంటిచర్యలకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే విద్యాభ్యాసం చేసేందుకు అవకాశం ఉంటుంద న్నారు. జగనన్న విద్యావసతి దీవెన పథకాలు క్రమంగా అమలౌతున్నాయా? లేదా?అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని, పదవ తగరతి విద్యార్థులు100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. పనివేళలను ఖచ్చితంగా పాటించాలని, వసతి గృహాల్లో విద్యార్థులు చదువుతు న్న ఆయా పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, విద్యాస్థాయిని పరిశీలించాలని, అన్నిరిజిస్టర్లను ఎప్పటికప్పుడు సమగ్ర వివరాలతో పూర్తి చేయాలన్నారు. హాస్టళ్లలో ఎటువంటి ప్రమాదాలకు, విషపురుగు లకు తావివ్వకుండా చూడాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రపరచాలన్నారు. కొత్త అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా అర్హులైన వారందరికీ వసతి గృహాల్లో 100% ప్రవేశం కల్పించాలని, స్పందన మిగతా 4 లో

# స్వచ్ఛ సంకల్పానికి తూట్లు..!

- వినియోగించకపోవడంతో పనిరాకుండా పోయిన ఇ-ఆటోలు
- అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్న ఇ-ఆటోలు
- ప్రజాధనం వృథా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు




ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం



పంచాయతీ కార్యాలయ ఆవరణంలో వినియోగించకుండానే తుప్పుపట్టి పనికిరాకుండా పోయిన ఇ-ఆటోలు

**ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త**

పంచాయతీరాజ్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం జగనన్న స్వచ్ఛ సంకల్పానికి తూట్లు పొడుస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలను శుభ్రంగా ఉంచుతూ తడి, పొడి చెత్తను వేరుగా సేకరించి వాటిని సంపద తయారీ కేంద్రాలకు తరలించి అక్కడ వానపాముల ఎరువులు తయారు చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసి పర్యావరణాన్ని పరిరక్షించి పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చాలన్న ప్రభుత్వ ఆలోచన అమలుకు నోచుకోవడంలేదు. అధికారుల బాధ్యతా రాహిత్యం కారణంగా ప్రభుత్వం పంచాయతీలకు సరఫరా చేసిన లక్షలాది రూపాయలు విలువచేసే ఇ-ఆటోలు, రిక్షాలను వినియోగించకపోవడంతో ఎందుకూ పనికిరాకుండా పోయాయి. వివరాల్లోకి వెళితే... ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 10 వరకు తడి, పొడి చెత్త సేకరణ ఇ-ఆటోలు, 20పైగా రిక్షాలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పుపట్టి పోయి కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఉరవకొండ మేజర్ పంచాయతీతోపాటు మండలంలోని పెద్ద పంచాయతీలు కొన్నింటికి ఇ-ఆటోలను పరఫరా చేయగా స్థానిక పంచాయతీరాజ్ అధికారులు వాటిని ఆయా పంచాయతీలకు అందించకుండా ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యాలయానికే పరిమితం చేసినట్లు తెలుస్తోంది. మా పంచాయతీలకు ఇ-ఆటోలను ప్రభుత్వం ఇచ్చిందన్న సమాచారం కూడా తనకు తెలియదని పలువురు సర్పంచులు చెబుతున్నారు. పట్టణం విషయాని కొస్తే కార్యాలయం దాటి ఇ-ఆటోలు బయటకొచ్చి ఒక్కరోజు కూడా చెత్తసేకరణ చేపట్టకపోవడం విశేషంగా చెప్పాలి. రిక్షాలు కూడా ఒకటి రెండు మినహా మిగిలిన వాటి పరిస్థితి కూడా అదేనని తెలుస్తోంది. కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం సమకూర్చిన సదుపాయాలు, సౌకర్యాల వినియోగం జరుగక ఒక్కొక్కటి 4 లక్షల రూపాయల వరకు విలువ చేసే ఇ-ఆటోలు, 25వేల రూపాయలు విలువ చేసే రిక్షాలు ఎందుకూ పనికిరాకుండా కళ్ళ ముందరే పాడవుతున్నాయి. అంతే కాకుండా పంచాయతీ కార్యాలయంలోని ఇ-ఆటోలు, రిక్షాలకు సంబంధించిన విలువైన భాగాలు సైతం ఒక్కొక్కటిగా మాయమౌతున్నట్లు తెలుస్తోంది. కొందరు రాత్రిళ్లు వాటి భాగాలను ఎత్తుకెళ్లి అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నట్లు సమాచారం. లక్షలాది రూపాయల ప్రజా ధనాన్ని వృథా చేసిన పంచాయతీరాజ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని వారి నుండే వృథా అయిన మొత్తాన్ని రీకవరి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి ఏమన్నారంటే..**



తుప్పుపట్టిపోయిన రిక్షాలకు చక్రాలు సైతం ఎత్తుకెళ్లిపోయిన దృశ్యం

ఇ-ఆటోలు, రిక్షాలు ఎన్ని వచ్చాయన్న వివరాలు తమ వద్దలేవని అవి ఈఓఆర్‌డీ వద్దే ఉంటాయని మేజర్ పంచాయతీతోపాటు మండలంలోని పలు పంచాయతీలకు కూడా అవి సరఫరా అయినట్లు తెలుస్తోందని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. అన్ని ఇక్కడెందుకుంచారో తనకు తెలియదని పూర్తి సమాచారం తీసుకున్న తరువాతే స్పష్టత ఇవ్వగలనన్నారు. తుప్పు పట్టిన రిక్షాలను వేలం వేయడానికి చర్యలు తీసుకొంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# లౌకిక వాదానికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ వైసీపీ

## - హంసబ్ జగన్ సే సాత్ కార్యక్రమాన్ని ముస్లింలోకి తీసుకెళ్దాం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత , పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, మైనార్టీనేతలు

**అనంతపురం సిటీ, జూన్ 9 ప్రభాతవార్త**

లౌకిక వాదానికి కట్టుబడి అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ అధ్యక్షతన ముస్లిం నేతల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించనున్న హర్ దిల్ మే వైఎస్ఆర్ హం సబ్ జగన్ సే సాత్ ప్రచార కార్యక్రమంపై వైసీపీ ముస్లిం మైనార్టీ నేతలకు దిశ నిర్దేశం ఈ సందర్భంగా చేపట్టారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముస్లింల అభ్యున్నతి సంక్షేమం, రాజకీయ అభివృద్ధి కోసం నాడు మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, నేడు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా కార్పోరేటర్ స్థాయి నుంచి డిప్యూటీ సీఎం పదవి వరకు ముస్లిం మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. సమాజంలో ఉండే అన్ని వర్గాలకు మానవతా హృదయంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తూ ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి చేస్తున్నారన్నారు. ఏ పథకం ప్రవేశ పెట్టినా ఓట్ల కోసం కాకుండా అర్హత ప్రామాణికంగా సీఎం జగన్ ఆయా పథకాలను అమలు మిగతా 4 లో

# మినీ మేనిఫెస్టో ప్రతి గడపకు వెళ్లి వివరించండి

## - ప్రజల భవిష్యత్ కోసం అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారు - చిన్నచిన్న విబేధాలు పక్కన పెట్టండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి - పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు




మినీ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత ,



మినీ మేనిఫెస్టోను చూపుతున్న నాయకులు, కార్యకర్తలు

**రాప్తాడు, జూన్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం చంద్రబాబు తీసుకొచ్చిన మేనిఫెస్టోను ప్రతి గడపకు వెళ్ల వివరించాలని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి మినీ మేనిఫెస్టో మీద చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన పార్టీ అధినేత చంద్రబాబు అద్భుతమైన ఆరు పథకాలతో మినీ మేనిఫెస్టోని తీసుకొచ్చారని సునీత అన్నారు. ఇందులో మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ సురక్షిత మంచి నీరు, బిసిలకు రక్షణ చట్టం, పూర్‌టూ రిచ్ పథకాలు ఉద్దేశ్యం ఏంటి దాని వల్లన ఏ విధంగా లబ్ది జరుగుతుందన్నది సునీత వివరించారు. ముఖ్యంగా మహిళలకు, రైతులకు, యువతను దృష్టిలో ఉంచుకుని పథకాలను తీసుకొచ్చారని, ఇప్పటికే ఇవి జనంలో బాగా చర్చకు దారి తీశాయన్నారు. అయితే వీటిని గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. కరపత్రాలద్వారా విస్తృతంగాప్రచారం నిర్వహించి, ఈ పథకాల గురించి వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ మెచ్చేలాఉన్న ఈపతకాలగురించి ప్రజలకు స్పష్టంగా చెప్పాలని సునీత వివరించారు. నియోజకవర్గంలో ఒక్కసారి ఓటమి చాలా మంది బాధపడ్డారని, అయితే ఆ ఓటమిని మరచి వచ్చే ఎన్నికల్లో భారీవిజయం సాధజంచాలంటే శ్రేణులంతా మళ్లీ ఉత్తేజంగా పని చేయాలన్నారు.

# సీఎం జగన్ నిర్ణయంతో శింగనమలకు ఇక నీటి కష్టాలు ఉండవు

## - నియోజకవర్గంలోని 45 చెరువులకు హంద్రీనీవా ద్వారా 1.35 టిఎంసీల నీరు కేటాయింపు - అసాధ్యమనుకున్నాము కానీ సీఎం జగన్ చేసి చూపించారు - ఇప్పటికే శింగనమల చెరువు లోకలైజేషన్ - సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,



సమావేశంలో జీవో ప్రతులను చూపుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, జూన్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శింగనమల నియోజకవర్గానికి ప్రత్యేకించి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి శింగనమలచెరువును లోకలైజేషన్ చేయడం, నియోజకవర్గ అభివృద్ధి కొరకు 520 కోట్లు నిధులు మంజూరుకు హామీ ఇవ్వడం అదే విధంగా నేడు నియోజకవర్గంలోని 45 మైనర్ ఇరిగేషన్ చెరువులకు నీటిని కేటాయించారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి నీటి కేటాయింపుపై ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని యల్లనూరు నుంచి గార్లదిన్నె వరకు చేపట్టిన పాదయాత్రలో రైతులు ప్రజలు నీటి కోసం పడుతున్న కష్టాలను కళ్లారా చూసి నియోజకవర్గాన్ని సశ్యశ్యామలం చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు. శింగనమలలో సాగు, తాగునీటి కోసం ప్రజలు పడుతున్న బాధలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పట్టుబట్టి శింగనమల నియోజపకవర్గానికి నీటి కేటాయింపులు తీసుకొచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లోని దాదాపు 50 మైనర్ ఇరిగేషన్ చెరువులు, కుంటలకు, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, హెచ్‌ఎల్‌సి ద్వారా నీటిని కేటాయించారని 2021 సంవత్సరం జూన్ 24వ తేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలిసి తాను, తన భర్త ఆలూరు సాంబశివారెడ్డిలు ఇద్దరం కలిసి విన్నవించుకున్నామన్నారు. దశాబ్దాలుగా నీటి సమస్యతో అల్లాడుతున్న శింగనమల నియోజకవర్గ కరువు తీరే విధంగా నీటి కేటాయింపులు జరిగాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 1.35 టీఎంసీల నీటిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాజపత్రాన్ని జారీ చేసిందని, ఈ సందర్భంగా వాటిని మీడియాకు చూపించారు. ఆరు మండలాలకు 45 మైనర్ ఇరిగేషన్ చెరువులకు 1.35 టీఎంసీల నీటి కేటాయింపుతో సాగు, తాగునీటి సమస్య లేకుండా ఉంటుందని నియోజకవర్గంపై ప్రత్యేక చొరవ చూపి వరాల జల్లులకు కురిపించిన ముఖ్యమంత్రికి రైతులు, ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ, బుక్కరాయసముద్రం ఎంపిపి సునీత, సర్పంచు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లే, హజరైన టిడిపి శ్రేణులు

**పుట్టపర్తి టౌన్, జూన్ 9, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తోనే సాధ్యం అని మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర వ్రహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. జగన్ పాలనలో అవినీతి అక్రమాలు ధౌర్జన్యాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. తెలుగుదేశంపార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారన్నారు. మహనాడులో చంద్రబాబు ప్రకటించిన పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజకరం అన్నారు. ఆ మేనిఫేస్టో ఆంశాలను విరివిగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కొందరు పార్టీ నియమాలను క్రమశిక్షణను ఉల్లఘింస్తున్నారని అటువంటి వారిపై పార్టీ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. అధిష్టానం నిర్ణయాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తుందని వైసిపి విష ప్రచారాలు చేస్తోందన్నారు. వైసిపి రద్దు చేసిన చంద్రన్న కానుక, రంజాన్ తోఫా తదితర పథకాలు పునరుద్దరిస్తూ చంద్రబాబు ప్రకటించిన పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి 2.30 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్న హామీని మరచి మాటతప్పి మడమ తిప్పారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే 5 ఏళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. నిరుద్యోగ భృతి ప్రతి నెలా రూ 3 వేలు, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ 1500 ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, యేడాదికి 3 సిలెండర్లు ఉచితరంగా, బిసిలకు సంక్షేమంతో పాటు రక్షణ చట్టం, పింఛన్ రూ 3వేలు నుండి రూ 4 వేలు ఇస్తామన్నారు. ఇవన్నీ సాధ్యమని వైసిపి నాయకులు అంటున్నారని వారు అమలు చేస్తున్న పథకాలు కూడా అమలు చేసి చూపిస్తామన్నారు. చంద్రబాబుకు సంపద పెంచడంతో పాటు ప్రజలకు పంచడం కూడా తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మినీ మేనిఫెస్టో ప్రకటిస్తేనే వైసీపీ నేతలు వెర్రెక్కుతున్నారు..

**- మొత్తం మేనిఫెస్టో ప్రకటిస్తే క్యాండిడేట్స్ ఉంటారో లేదో చూసుకో జగన్ - మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి**


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఏ హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి టీడీపీ యువ నేత ఉన్నం మారుతిచౌదరి పాల్గొన్నారు. రాష్ట్రానికి భవిష్యత్ భరోసా అనే అంశంపై వక్తలు మాట్లాడుతూ.. మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి రక్షిత త్రాగునీరు, బిసిలకు రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ పైన తెలిపిన ఆరింటిని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ముఖ్యంగా మహిళలకు కరపత్రాలు పంచి గ్రామంలో వీధివీధి గుండా ప్రతి ఇంటికీ వెళ్లి ఈ కార్యక్రమం యొక్క ఆరు అంశాల గురించి వివరించాలని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు వందలాది మంది పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన నేతలు

## లేపాక్షికి చేరిన జగనన్న విద్యాకానుక కిట్లు

**లేపాక్షి, జూన్ 9 ప్రభాతవార్త :** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు ఏపి గురుకుల, కస్తూరిబాగాంధీ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కింద కిట్లను ఆయా పాఠశాలలకు చేర్చినట్లు ఎంఇఒ నాగరాజు శుక్రవారం తెలిపారు. మండల వ్యాప్తంగా 5335 మంది విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## నూతన ఎంపిడీఓగా భాధ్యతలు చేపట్టిన దాసానాయక్


ఎంపిడీఓ దాసానాయక్

**బ్రహ్మనముద్రం జూన్ 09 ప్రభాతవార్త,:** బ్రహ్మసముద్రం నూతన ఎంపిడీఓగా దాసానాయక్ శుక్రవారం పదవీభాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లాలో ఏటగా నిచేస్తున్న దాసానాయక్ ప్రమోషన్‌తో బ్రహ్మసముద్రం ఎంపిడీఓగా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా పదవీ భాధ్యతలు చేపట్టిన ఎంపిడీఓకు ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, ఈఓఆర్‌డి వెంకట్‌నాయుడు కార్యాలయ సిబ్బంది శాలువాతో పూలగుచ్చం అందించారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ


గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, జూన్ 9 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని గ్రంథాలయాల్లో వేసవి వారోత్సవాల్లో సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయ సిబ్బంది ఆటల పోటీలు, చిత్రలేఖనం, కవితలు, మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బొమ్మనహాళ్ ఆర్డిటి పాఠశాలలో ఆర్డిటి ఏటిఎల్ చేతులు మీదుగా బహుమతులు పంపిణీ చేసినట్లు గ్రంథాలయ నిర్వహకులు బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏటిఎల్ మాట్లాడుతూ.. వేసవి వారోత్సవాలు నిర్వహించడం విద్యను ప్రోత్సహించినట్లే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్డిటి ఉపాధ్యాయులు, ఆర్డిటి సిబ్బంది విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బదిలీ

**ఘనంగా సన్మానించిన ఎస్ఐ**


సన్మానిస్తున్న దృశ్యం

**రొద్దం, జూన్ 9, ప్రభాతవార్త:** రొద్దం పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ భారతి మరియు రాయుడులు హిందూపురం టౌన్‌కు బదిలీ కావడంతో ఎస్ఐ నాగస్వామి పోలీస్ సిబ్బంది వీరి ఇ ఘనంగా సన్మానించారు. ఎస్ఐ నాగస్వామి మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల పాటు రుద్రం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. బదిలీపై వేళ్లడం చాలా భాదగా ఉందని, ఎక్కడా వివాధాలకు తావు లేకుండా విధులు సక్రమంగా నిర్వర్తిస్తు నాకు అన్ని రకాలగా సహకరించారన్నారు. అనంతకం పూల మాలలు వేసి స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

**రొద్దం, జూన్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దకోడపల్లికి చెందిన మంజునాథ్ (34) తన ఫోలంలో చెట్టుకు ఎరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువులు తెలిపి వివరాల మేరకు మంజునాథ్‌కు దాదాపు పదిసంవత్సరా క్రితమే పెళ్లయిందని, పెళ్లయిన ఒక సంవత్సరానికే భార్య విడాకులు తీసుకుందని, అప్పటి నుంచి విచారకరంగా ఉండేవాడని, ఈ క్రమ ంలోనే ఓంటరి జీవితం భరించలేక ఆత్మహత్యకున్నాడు. ఎస్ఐ నాగస్వామి కేసు నమోదు చేసుకోని పోస్టార్టు నిమిత్తం పెనుగొండకు తరలించడం జరిగింది.

# యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలి - ఎంఎల్సి


జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి

**హిందూపురం టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :** యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థఆధ్వర్యంలో ఎంప్లాయిమెంట్, సీడ్‌యాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను ఎంఎల్‌సిప్రారంభించారు. ఇందులో 10వతరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసుకున్న యువకులు 506 మంది పాల్గొన్నారు. వీరిలో 205 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్‌మేళాలో మొత్తం 14 కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ నిరుద్యోగ యువత కొరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతోందని అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో స్కిల్స్ హబ్ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ రహిత రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నరసయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోండి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ హసీనా సుల్తానాకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలోని ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అధికఫీజులతో పాటు పుస్తకాలు, ఇతర రూపాల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రభుత్వ జిఒ 53 ప్రకారం ఫీజులు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర, చంద్రశేఖర్, హర్షకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పార్టీ స్థితిగతులను పార్టీ అధిష్టానం దృష్టికి


మంత్రిని కలసిన నాయకులు

**అమరాపురం, జూన్ 9, ప్రభాతవార్త:** మడకశిర నియోజకవర్గంలోని వైకాపా పార్టీ ప్రస్తుత రాజకీయ స్థితిగతులపై ఎమ్మెల్యేకు వ్యతిరేక వర్గంగా చలామని అవుతున్న సీనియర్ నాయకులు అమరాపురం, మడకశిర, గుడిబండ, రోళ్ల తదితర మండలాల నుంచి తిరుపతిలో మంత్రి పేద్దారెడ్డి రామచంద్రారెడ్డిని కలసి, ప్రస్తుతం మడకశిర నియోజకవర్గంలో వైకాపా పార్టీ ఎమ్మెల్యే అనుసరిస్తున్న విధానాలతో పాటు పార్టీలో నెలకొన్న రాజకీయ అనిస్థితి గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మాజి మంత్రి నర్సె గౌడ్, పార్టీలో సీనియర్ నాయకులుగా చలామని అవుతున్న అమరాపురం వాగేష్, గుడిబండ జి.బి.శివకుమార్, మడకశిర గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిణి, తదితరులతో పాటు అమరాపురం జడ్పిటిసిలు అనుమంతరాయ, నారాయణగౌడ్, శివరం చిత్తప్ప, గుడిబండ సర్పంచ్ కరుణాకర్‌గౌడ్, ఈరనరసప్పబి.హెచ్ రాయుడు తదితరులు మంత్రి పేద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలో కలసినట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మడకశిర నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవల్సిన భవిష్యత్తు రాజకీయ సమీకరణలపై మంత్రికి వివరించారు. స్థానికంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని 5 మండలాల్లో నెలకొన్న నాయకులు, కార్యకర్తల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి వ్యతిరేఖ వర్గంగా చలామని అవుతున్న సీనియర్ నాయకులు రాత్రికి రాత్రే తిరుపతికి తరలి వేళ్లి మంత్రి పేద్దారెడ్డి రామచంద్రారెడ్డిని కలవడం ద్వారా మడకశిర నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు రాబోవు రోజుల్లో సీనియర్ నాయకుల విన్నపంను మన్నించి మడకశిరలో పార్టీ విబేదాలు లేకుండా తీసుకుంటారా అనే దానిపై చర్చజరుగుతుంది. అదేవిదంగా మడకశిర వైకాపా ఇంచార్జ్ బోకుల ఆశోక్ కుమార్‌లు కూడా కలసి మడకశర నియోజకవర్గంలోని వైకాపా సరిస్థితిని వివరించినట్లు సమాచారం.

## పాలనలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్

**- సీపీఎస్ రద్దుచేసి దానిస్థానంలో తీసుకొచ్చిన జీపీఎస్‌తో ఉద్యోగులకు మేలు- కోర్టులో పెండింగ్‌లోవున్న ఇంటిస్థలాల సమస్యల పరిష్కారమయ్యే అవకాశం- విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డి పాలనలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలంటేనే వాగ్దానాలు చేయడం మర్చిపోవడం, అబాద్దాలు చెప్పడం అందలమెక్కడం అనేలా దిగజారిన నేపథ్యంలో ప్రజలకిచ్చిన హామీలను 99శాతం అమలుచేసి నూతన అధ్యాయానికి జగన్ శ్రీకారం చుట్టారన్నారు. అవినీతి, దళారులకు అస్కారం లేకుండా 2.2 లక్షల కోట్ల రూపాయలను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా అందించి మరో లక్ష కోట్ల రూపాయలను పరోక్షంగా ఇచ్చారని కొనియాడారు. పీఆర్‌సీపై ఇంకా సమయం ఉన్నా ముందుగానే ఏర్పాటు చేయడంతోపాటు సీపీఎస్‌ను రద్దుచేసి దాని స్థానంలో జీపీఎస్‌విధానం తీసుకురావడంవల్ల ఉద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. వివిధ సమస్యలపై మంత్రులు, సీఎస్, సీఎంఓ అధికారులను తాను విజయవాడలో కలవడం జరిగిందన్న వై.విశ్వేశ్వరరెడ్డి రైతులకు రావాల్సిన బీమా సాయం, రాకెట్ల లిఫ్ట్ భూసేకరణకు సంబంధించి 8 కోట్ల రూపాయలు పరిహారం, జీడిపల్లి ముంపు బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు, హై కోర్టులో పెండింగ్‌లోవున్న పేదల ఇంటి స్థలాల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, మేజర గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, వేల్పుల వాసుదేవుడు, పద్మావతి, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనాని " వారాహి యాత్ర " విజయవంతం కావాలి


శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద టెంకాయలను సమర్పిస్తున్న జనసేన శ్రేణులు.

**గుంతకల్లు, జూన్ 09 ప్రభాతవార్త** పట్టణశివారులోని హనుమాన్ జంక్షన్ కూడలిలో గల శ్రీ అభయాంజనేయస్వామి వారి విగ్రహం వద్ద స్థానిక జనసేన శ్రేణులు, కార్యకర్తలు 101 టెంకాయలను సమర్పిస్తూ ప్రత్యేక పూజల నిర్వహణతో జనసేనాని చేపట్టిన " వారాహి యాత్ర " విజయవంతం కావాలని ఆకాంక్షించారు. శుక్రవారం జనసేన వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంను వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలకు సేవచేయాలన్న తలంపుతో రాజకీయ రంగంకు శ్రీకారం చుట్టిన జనసేనాని కొణిదెల పవన్‌కుమార్ చేపట్టిన " వారాహి యాత్ర " శుభప్రదంగాను ప్రజలలో చైతన్యం కల్గిస్తూ ఓ నూతన అధ్యాయనంగా విజయవంతం కావాలన్నారు. ఈ నెల 12వ తేదీన ప్రారంభించనున్న తమ నాయకుడి సంకల్పంగా " వారాహి యాత్ర " యువతకు స్ఫూర్తిదాయకంగా రాజకీయంగా ప్రజలకు చేరువతో సుపరిపాలన అందించేందుకు అవకాశం కల్పించే చర్యలుగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు తమ నాయకుడికి బాసటగా ప్రతి ఒక్క జనసేన సేవకుడు ప్రజలకు చేరువగా ఉంటూ రాష్ట్ర ముఖ్య మంత్రిగా పవన్‌కుమార్ సేవలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం సీజ్... విక్రయదారుడు అరెస్ట్

**- వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య**

**గుంతకల్లు, జూన్ 09 ప్రభాతవార్త**

పట్టణంలోని ఉమామహేశ్వరనగర్ ప్రాంతంలో శుక్రవారం అక్రమంగా కర్నాటక రాష్ట్రంకు చెందిన మద్యం విక్రయాలపై స్థానిక వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది దాడులు చేపట్టారు. వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య తెలిపిన వివరాల మేరకు... ఎస్‌పి శ్రీనివాసరావు ఉత్తర్వుల మేరకు డిఎస్‌పి యు.నరసింగప్ప ఆదేశాలతో తమ సిబ్బంది పట్టణంలో అక్రమంగా కర్నాటక రాష్ట్రం మద్యం విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం అందడంతో తనతో పాటు ఎస్సై పి.మురహరిబాబు సహచర పోలీస్ బృందంతో దాడులు చేపట్టామన్నారు. ఈక్రమంలో ఉమామహేశ్వరనగర్ ప్రాంతంలో దాడులు నిర్వహించగా బోయ వీరేష్‌కుమార్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం ప్యాకెట్లు విక్రయాలు సాగిస్తుండటను గుర్తించి అతనిని అరెస్ట్ చేసి 50 హేవార్డ్స్ ఛీర్స్ విస్కీ - 90ఎంఎల్ ప్యాకెట్లు సీజ్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపర్చామన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా మద్యం విక్రయాలు సాగించినా, మట్కా, జూదం తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ప్రభుత్వ చట్ట నిభంధనల మేరకు కఠిన చర్యలుగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరిస్తున్నామన్నారు.

## ప్రతి పోలీస్ ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి...

**ప్రజలకు అందుబాటుతో పోలీస్ ప్రతిష్టను పెంచాలి... - డిఎస్‌పి యు.నరసింగప్ప**


పేరేడ్ సందర్భంగా డిఎస్‌పి యు.నరసింగప్ప పోలీసులకు హితవుగా తన సందేశాన్ని వివరిస్తున్న దృశ్యం.

**గుంతకల్లు, జూన్ 09 ప్రభాతవార్త**

ప్రతి పోలీస్ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని, విధినిర్వహణ భాధ్యతలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ ప్రతిష్టను పెంచాలని డిఎస్‌పి యు.నరసింగప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్‌పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్థానిక ఎస్‌జెపి ఉన్నత పాఠశాల ఆవరణంలోని మైదానంలో పట్టణ వన్‌టౌన్, టూటౌన్, కసాపురం, రూరల్ పోలీస్‌స్టేషన్లకు


పేరేడ్ డ్రిల్ నిర్వహిస్తున్న పోలీస్ బృందం

సంబందించిన ఆయా పోలీస్ అధికారులతో పాటు సిబ్బందిచే పేరేడ్ డ్రిల్ శిక్షణను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పోలీస్ ఉద్యోగి ఉన్నతాధికారుల ఆదేశాల ఉత్తర్వులను పాటిస్తూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈక్రమంలోనే తమ తమ విధుల పట్ల అంకితభావంతో పాటు సేవాదృక్పథం కలిగి ఉండాలని, అలాగే ప్రజల వద్ద పోలీస్ ప్రతిష్టలను పెంచాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐలు కె.రామసుబ్బయ్య, మహేశ్వరరెడ్డిలతో పాటు ఎస్సైలు గోపాలుడు, నరేంద్ర, ఎఆర్ ఎస్సై నాగేశ్వరరావ్, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు, మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై నేటి నుండి రైతు గర్జన ప్రచార జాత

**- కరపత్రాలు విడుదల చేసిన సీపీఐ, రైతు సంఘం నాయకులు**

**ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త :** తుంగభద్ర ఎగువ కాలువను ఆధునికీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు, మరొక సమాంతర కాలువ నిర్మాణం, అప్పర్ భద్ర నవలి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలు ఆపాలని, పంటనష్ట పరిహారం, గిట్టుబాటు ధరలు, పంట రుణాల మాఫీ ప్రకటించాలన్న డిమాండ్లతో ఈనెల 10వ తేదీ నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా జరిగే రైతు గర్జన ప్రచార జాతను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయ గోపాల్ కోరారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు ఇతర నాయకులతో కలిసి ప్రచార గర్జన జాత కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద నుండి ప్రచార జాతను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, సీపీఐ నాయకులు హనుమంతు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపీపీ చందా చంద్రమ్మ, ఏడీఏ పి.పద్మావతి**


మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చందా చంద్రమ్మ

**ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను రైతులు సది్వనియోగం చేసుకోవాలని ఎంపీపీ చందా చంద్రమ్మ, ఏడీఏ పి.పద్మజ సూచించారు. పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ ఆధ్వర్యంలో సలహా కమిటీ ఛైర్మెన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసుకోవడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం 40శాతం రాయితీతో వేరుశెనగ విత్తనం అందిస్తోందని రిజిస్ట్రేషన్ చేయించు కున్న రైతులందరూ విత్తనం తీసుకొని సకాలంలో పంట పెట్టుకోవాలన్నారు. పంట దిగుబడులు పెంచుకోవడానికి అవసరమైన ఎరువులను అందు బాటులో ఉంచడం జరిగిందని అవసరమైన రైతులు తీసుకోవాలన్నారు. సీహెచ్‌సీ డ్రోన్, అంతర్జాతీయ సిరిధాన్యాల సంవత్సరం పురస్కరించుకొని చిరుధాన్యాల సాగు పెంచాలని, ప్రభుత్వం మద్దతు ధరతో వాటిని కొనగోలు చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి నెట్టికంఠయ్య, పెన్నహోబిళం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, వైసీపీ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదానం


రక్తదానం చేస్తున్న యువకులు

**గుంతకల్లు టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :** స్థానిక రైల్వే ఆసుపత్రిలో ముగ్గురు రోగులు, సాయికృష్ణ ఆసుపత్రిలో మూడు సంవత్సరాల బాలుడు రక్తహీనతతో బాధపడుతున్నా రు. విషయం తెలుసుకున్న లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వారు స్పందించి శుక్రవారం రక్తదానం చేయించారు. ఆర్.కొట్టాల్‌కు చెందిన రామాంజినేయులు, దాదాపీర్‌లకు బి పాజిటీవ్ రక్తం, దురా ప్రసాద్ ఎబి పాజిటీవ్, తేజ ఒ నెగటీవ్ రక్తాన్ని దానం చేశారు. ఆర్గనైజేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంజాన్, హనుమంతు, సహాయ కార్యదర్శి పరశురాం రక్తదానం చేసిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌కు వినతి


కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎఐటియుసి నాయకులు

**గుంతకల్లు టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో కమీషనర్ మల్లికార్జునకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎఐటియుసి గౌరవాధ్యక్షులు వీరభద్రస్వామి మాట్లాడుతూ కార్మికులకు రెండు సంవత్సరాలకు సంబంధించిన సరెండర్ లీవ్‌ల డబ్బులు పెండింగ్‌లో వున్నాయన్నారు. నాలుగైదు సంవత్సరాలు అవుతున్నా ప్రొబేషన్ డిక్లేర్ చేయడంలేదని ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వడంలేదని తెలిపారు. నాణ్యమైన పనిముట్లతో పాటు ఏప్రిల్, మే నెలలకు సంబంధించి ఒహెచ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్డ్ అయిన, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు డిఎ అరియర్స్ ఇవ్వడంతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఎఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, అధ్యక్ష, కార్యదర్శులు చిన్నకొండయ్య, నరసయ్య, నాయకులు చిన్నా, కుమార్, తదితరులు పాల్గొన్నారు. అంతకుమునుపు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమీషనర్‌కు ఎఐటియుసి నాయకులు పూలమాలలు వేసి అభినందించారు.

## నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని సామాజాభివృద్ధికి కృషి చేయాలి

**-బళ్లారి ప్రభుత్వ కళాశాల సహాయ ఆచార్యులు డా॥వై.జనార్ధన్‌రెడ్డి**

**ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త :** విద్యార్థులు రాజనీతి శాస్త్రం అధ్యయనం ద్వారా నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని కర్నాటక రాష్ట్రం బళ్లారి ప్రభుత్వ కళాశాల సహాయక ఆచార్యులు డా॥వై.జనార్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రాజనీతి, వాణిజ్య విభాగాల ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా॥కె.చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన అతిథి ఉపన్యాస కార్యక్రమం జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డా॥వై.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సృజనాత్మకత, భావవ్యక్తీకరణ వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని పోటీ ప్రపంచంలో సమర్థత, సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యమన్నారు. డా॥కె.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాక్ కో ఆర్డినేటర్ డా॥కె.హనుమంతరెడ్డి, రాజనీతిశాస్త్ర అధ్యాపకులు యం.సిరాజ్ అలిఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.ఎ.అల్తాఫ్, బి.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల పీహెచ్‌సీలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్

**-గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ వెంకటేష్‌నాయక్**


కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్

**ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమం జరిగింది. డాక్టర్ వెంకటేష్ నాయక్ గర్భవతులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీతో కలిసి మాట్లాడుతూ గర్భవతులు రక్తహీనతకు గురి కాకుండా మంచి పోషకాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అతిసార నివారణ కార్యక్రమం గూర్చి వివరిస్తూ వర్షాకాలంలో కలుషిత నీరు, ఆహారంవల్ల పిల్లలు అతిసార బారినపడే అవకాశం ఉంటుందని కాచి వడగట్టిన నీటిని తాగడం, ఆహార పదార్థాలను ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకొని వేడిగా ఉన్నప్పుడే భుజించడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. పిల్లలు ఎవరికైనా వాంతులు, విరేచనాలు అయితే ఓఆర్ఎస్ ద్రావణం తాగిస్తూ ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. పీసీపీఎన్‌డీటీ చట్టం గూర్చి వివరిస్తూ లింగ వివక్షత అనాగరికం, చట్ట వ్యతిరేకమని ఆడ, మగ ఇద్దరూ సమానమేనని ఎవరైనా స్కానింగులు చేయించి భ్రూణ హత్యలకు పాల్పడితే వారిని గుర్తించే శిక్షపడేలా చేస్తామని స్పష్టం చేశారు. పిల్లల మధ్య ఎడం ఉండేలా చూసుకోవాలని, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్దతులను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, సీఓ భగవాన్‌దాస్, స్టాఫ్ నర్సులు సరస్వతి, సునీత, ల్యాబ్ టెక్నీషియన్ ఏస్తర్, ఎంఎల్‌హెచ్‌పీలు భవాని, భారతి, రూప, హెబ్సిబా, ఏఎన్ఎంలు అనూష, పద్మావతి, లలిత, సలీమా, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ పుల్లలరేవు రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి

అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో

సీనియర్ జర్నలిస్టు వాచ్ ఆన్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ పుల్లలరేవు రామచంద్రారెడ్డి (63) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, ఈ నెల 8వ తేది గురువారం హైదరాబాదులోని నివాస గృహంలో మరణించారు. ఆయన అంత్యక్రియలను శుక్రవారం సాయంత్రం అనంతపురం జిల్లా కంబదూరు మండలం కదిరిదేవరపల్లి స్వగ్రామంలో నిర్వహించారు. రామచంద్రారెడ్డికి భార్య విజయలక్ష్మి, కుమార్తెలు తనాలిక, మణిక, కుమారుడు దీరజ్‌రెడ్డి ఉన్నారు. పిల్లల రేవు రామచంద్రారెడ్డి 16 అక్టోబర్ 1960వ తేదిన జన్మించారు. కొంత కాలం ఆర్డిటి సంస్థ హార్టికల్చర్ విభాగంలో పని చేశారు. అనంతరం కంబదూరు మండల రిపోర్టర్‌గా కొంత కాలం పని చేసిన అనంతరం, అనంతపురం హైదరాబాద్ చేరుకుని జర్నలిజంలో పని చేసేవారు. అనంతరం సొంతంగా వాచ్ ఆణ్ మీఇయా సంస్థను ఏర్పాటు చేసి మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో కొంత కాలం మీడియా సలహాదారుగా పని చేసి, 2008 నుంచి 2014 వరకు బ్రాహ్మణి స్టీల్ ఇండస్ట్రీస్‌లో మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్‌రెడ్డి దగ్గర పనిచేశారు. రామచంద్రారెడ్డి తండ్రి నరసింహారెడ్డ తొలి రోజుల్లో టిడిపి మండల కన్వీనర్‌గా పనిచేయగా, చిన్న తమ్ముడు గోవిందరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంబదూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పని చేశారు. హైదరాబాద్‌లోనే ఉన్న రామచంద్రారెడ్డి రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్స పొందుతూ చివరకు జూన్ 8, 2023 తేదీన హైదరాబాద్‌లోని గృహంలో మరణించినట్లు కుటు ంబ సభ్యులు తెలిపారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో అందరికీ చిరపరిచి తుడుగా ఉన్న పుల్లలరేవు రామ చంద్రారెడ్డి మరణం పట్ల పలువురు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనం తపురం జిల్లా జర్నలిస్టులు కూడా రామచంద్రా రెడ్డి మరణం పట్ల తీవ్ర దిగ్బ్రాంతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.



సీనియర్ జర్నలిస్ట్ పుల్లలరేవు రామచంద్రారెడ్డి (ఫైల్‌ఫోటో)

# తేదేపాతోనే ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు భరోసా

## - నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీతోనే ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని అర్బన్ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం అర్బన్ తెలుగుదే శం పార్టీ కార్యాలయంలో భవిష్యత్తు గ్యారంటీ నియోజకవర్గ చర్చావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు రమణారెడ్డి హాజరయ్యారు.

ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. నగరంలో అభి వృద్ధి ఏదైనా జరిగిందంటే, అది మన పార్టీ చేసిందేనని ఈ అం శాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. చెరువు కట్ట రోడ్డు, సూర్యనగర్ రోడ్డు, గుత్తిరోడ్డు, హౌసింగ్ బోర్డు ఎన్టీఆర్ మార్గ్, నగరం లోని రోడ్లన్నీ పూర్తి చేశామన్నారు. నగరంలో ఓపెన్ జిమ్ములతోపాటు శిల్పా రామం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సెంట్రల్ యూనివర్సిటీ తీసుకొచ్చా మన్నారు. బటర్‌ఫ్లై లైట్లు, ఐమాక్స్ లైట్లు, నగరమంతా వెలుగులతో నింపా మన్నారు. నగరంలో విద్యుత్ సమస్య లేకుండా అదనంగా సబ్ స్టేషన్ల నిర్మాణంతో పాటు శాంతి భద్రతల సమస్య లేకుండా ఉండటానికి 4వ పట్టణ పోలీస్ స్టేషన్ నిర్మించామన్నారు. పార్టీలో పని చేసేవారికే గుర్తింపు ఉంటుందన్నారు. మేనిఫెస్టోలోని భవిష్యత్తుకు గ్యారె ంటీలోని అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు రమణారెడ్డి, మారుతి కుమార్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, తలారి ఆదినారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనివర్సిటీ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, మాజీ కార్పోరేటర్లు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి



సమావేశానికి హాజరైన టీడీపీ నేతలు

# దూసుకుపోతున్న కియా పరిశ్రమ

## - 46 నెల్లోనే 5 లక్షల సేల్స్ మైలురాయి దాటిన దిగ్గజ సెల్‌టోస్

అనంతపురం కల్చరల్, జూన్ 9 ప్రభాతవార్త

ప్రీమియం కారు తయారీదారు కియా నుంచి మొదటి, ఉత్తమమైన ఆవిష్కరణ కూడా ఐదు లక్షల సేల్స్‌తో అతి వేగవంతమైన ఎస్‌యువిగా మారింది. భారతదేశం అత్యంతగా ఇష్టపడే ఎస్‌యూవి, కియా ఇండియా వారి మ ఒదటి, బెస్ట్ సెల్లింగ్ ప్రీమియం ఎస్‌యూవి ఆరంభించిన కేవలం 46 నెలల్లో 5 లక్షల గుర్తుకు చేరుకుంది. దిగ్గజ బ్రాండ్, ఆగస్టు 2019 కియా ఇండియా వారి శ్రేణితో తమ ప్రయాణాన్ని ఆరంభించిన ఒరిజినల్ బడాస్ ఎస్‌యూవి విభాగం కోసం పున:గుర్తించబడింది. ఎంతో విలువను అందించింది. విభాగంలోనే మొదటిసారి ఫీచర్స్, మెరుగైన సామర్థ్యం, శ్రేణిలో ప్రముఖ కనక్టివిటీ, భవిష్య డిజైన్‌తో ఆటోమేటివ్ పరిశ్రమలో భారత దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఎగుమతులు, దేశీయ సేల్స్ వినియోగం సహా కంపెనీ వారి మొత్తం సేల్స్‌లో 55 శాతంకి తోడ్పడటం ద్వారా కియా ఇండియా విజయంలో సెల్టోస్ ఒక ముఖ్యమైన బాధ్యత వహించింది. దేశీయ మార్కెట్‌లో ప్రముఖంగా విక్రయించబడే ఎస్‌యూవిగా 1,35,885 సెల్టోస్ యూనిట్స్, భారతదేశంలో తయారు చేయబడ్డాయి. మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా మధ్య, దక్షిణ అమెరికా, మెక్సికో, ఆసియా పసిఫిక్ ప్రాంతం సహా సుమారు 100 విదేశీ మార్కెట్స్‌కు ఇప్పటికే ఎగుమతి చేయబడిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# నిధులు దుర్వినియోగం చేసిన సెక్రెటరీలను సస్పెండ్ చేయాలి

## - అధికార పార్టీ నాయకుల ఎత్తులకు దళిత సర్పంచు బలి
## - అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని కాజేసిన పంచాయితీ సెక్రెటరీలను సస్పెండ్ చేసేంత వరకు వదిలేది లేదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పంచాయితీ కార్యాల యం డిపిఓ చాంబర్‌లో జేఏసి ఆధ్వర్యంలో కింద కూర్చొని అవినీతి సెక్రెట రీలను సస్పెండ్ చేయాలని ధర్నా చేశారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. బుక్కరాయ సముద్రం మండల పంచాయితీలో కోటి రూపాయలు పైగా అవినీతి జరిగిందని దీనికి సూత్రధారులు పంచాయితీ సెక్రెటరీలు ముత్యాలు రెడ్డి, రవీంద్రకుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్ అన్నారు. ఎమ్మెల్యే అనుచరులు, సెక్రెటరీలు కుమ్మక్కై ప్రజా ధనం కాజేశారని దీంట్లో దళిత మహిళ సర్పంచును బలి చేశారని వాపోయారు. ఇప్పుడేమో సర్పంచు చెక్ పవర్ రద్దు చేసి నేరం మొత్తం ఆమె మీదకే నెట్టి వేశారన్నారు. అన్ని తెలిసిన ఉద్యోగులను మాత్రం వదిలేశారని వీరికి ఎమ్మెల్యే భర్త అండదండలు మెండగా ఉన్నాయి. సెక్రెటరీలు ముత్యాలురెడ్డి, రవీంద్రకు మార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్‌లు దర్జాగా లక్షల రూపాయలు పంచుక తిని అధికార పార్టీ నాయకులతో తిరుగుతున్నారు. దళిత సర్పంచుగా రాజకీ యా ల్లోకి తమ అవసరం కోసం తెచ్చుకున్న రాజకీయ పెద్దలు సర్పంచుతో అవసరం తీరాక గాలికి వదిలేశారు. డీపీఓ ప్రభాకర్ రావు అవినీతికి పాల్పడిన పంచాయితీ కార్యదర్శి లను వారం లోగా సస్పెండ్ చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో డిజిహెచ్ఎస్ఎస్ మినుగ గోపాల్, జై బీమ్ సంస్థ రామాంజి నేయులు, జేఏసి నాయకులు కొర్రపాడు నాగేంద్ర, రేకల కుంట రామాంజినేయులు, చెన్న కేశవ, రామకృష్ణ, ప్రతాప్, నాగ భూషన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

# హాస్టల్ విద్యార్థులకు నూతన మెనూ...!

## వారంలో మూడు రోజులు చికెన్ - జూన్ 1 నుంచి అమల్లోకి

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

ప్రభుత్వ హాస్టల్స్‌లో వసతి పొందుతున్న విద్యార్థులకు నా ణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచింది. నూతన మెనూను కూడా తయారు చేస్తూ ఈనెల 1 నుంచి అమలు చేయాలని జీవోను విడుదల చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ-85, ఎస్టీ-13, బీసీ-118, మైనా ర్టీ-2, దివ్యాంగ-2 హాస్టల్స్ వున్నాయి. ఇందులో 3వ తరగతి నుంచి ఇంటర్ ఆపై తరగతులు వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతుంటారు. ఈ విద్యార్థులకు నాణ్యమైన భోజ నం అందించాలని డైట్ చార్జీలు ఒక విద్యార్థికి నెలకు రూ.1250 నుంచి 1400 వరకు పెంచుతూ, నూతన మెనూను తయారు చేస్తూ ఈనెల 1 నుంచి అమలు చేయాలని ప్రభుత్వం ఈ ఎడాది ఫిబ్రవరి 20న జీవో నెం:8ని విడుదల చేసింది. నూతన మెనూలో ప్రీ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వారంలో మూడు రోజులు చికెన్, ఉదయం అల్పాహారము మిడ్- మార్నింగ్ స్నాక్స్, ప్రతి రోజు ఉదయం పాలు, వారంలో ఆరు సార్లు కోడిగ్రుడ్లు, ఆదివారం కాకుండా సెలవు రోజుల్లో మధ్యాహ్న భోజనంలో అన్నం, సాంబార్, గ్రుడ్డు కూర, ప్రతి రోజు రాత్రి పూట భోజనం తరువాత అరటి పండు ఇస్తున్నట్లు నూతన మెనూను తయారు చేశారు. పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కూడా అదే మెనూ (రెండు సార్లు చికెన్) అమలు చేయను న్నారు. ఈ నూతన మెనూను అన్ని హాస్ట ల్స్‌లోనూ ఖచ్చితంగా అమలు చేసేలా ఆయా సంక్షేమ శాఖల జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



హాస్టల్ విద్యార్థుల నూతన మెనూ



టిఫెన్ తింటున్న మిట్టపల్లి బీసీ హాస్టల్ విద్యార్థులు (ఫైల్)

# హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించండి

## - వార్డెన్‌లకు బిసి వెల్ఫేర్ డిడి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

నగరంలోని నార్పల బిసి బాయ్స్ హాస్టల్‌లో అనంతపురం జిల్లాలోని బిసి హాస్టల్ వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ డిడికుష్బూ కొఠారి మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరంలో వసతి గృహాల నిర్వహణ సజావుగా జరుగుటకు తగిన సూచనలు, నిర్దేశాలు జారీ చేయడమైంది. వెనుకబడిన తరగతుల, సంక్షేమాధికారులందరికీ తమ పరిధిలోని వసతి గృహాలను తరచుగా సందర్శించి వసతి గృహ సంక్షేమా ధికారులు కొత్త మెనూ క్రమం తప్పకుండా పాటించేలా, పరిసరాలు పరిశుభ్ర ంగా ఉంచడాల చూసుకోవాలని, అదేశించారు. వసతి గృహ సంక్షేమా ధికారులను ఉద్దేశించి హాస్టల్‌లో విద్యార్థులందరికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త మెనూ ప్రకారం భోజన వసతులు కల్పించాలని, వసతి గృహాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, వసతి గృహ సంక్షేమాధజకారులందరూ హెడ్ క్వార్టర్స్‌లో ఉండా లని, విద్యార్థులు విద్యా ప్రమాణాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ట్యూటర్ల ద్వారా వారంతంలో పరీక్షలు నిర్వహిస్తూ ఉత్తీర్ణత శాంతి 100 శాతం వచ్చే లాగ కృషి చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏబిసిడబ్లూ ఓలు, సుభాషిని, రంగమ్మ, గంగాద్రి, వార్డెన్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిడి కుష్బూ కొఠారి

# రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ

## - రైతుల అభివృద్ధే సిఎం,ఎమ్మెల్యే లక్ష్యం సర్పంచ్,నాయకులు

అనంతపురం రూరల్, జూన్ 09 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం,సిఎం జగన్ ముందుకు పోవడం జరుగుతుందని రాచానపల్లి సర్పంచ్ అంజినేయులు యాదవ్,నాయకులు వై.రామకృష్ణారెడ్డి,జయకృష్ణారెడ్డి,శ్యామ్‌సుందర్‌రెడ్డి, పేర్కొన్నారు.శుక్రవారం అనంత రూరల్ మండల పరిధిలో రాచానపల్లి పంచాయితీలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ వేరుశెనగ కా యలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని రైతుల సంక్షేమం కోసం సిఎం వైఎస్.జగన్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలు కృతనిశ్చయంతో పని చేస్తూరైతుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు.గతంలో రైతులు సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయాలు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారని కానీ నేడు అలా కాకుండా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఏ గ్రామంలోని రైతులు ఆ గ్రామంలోనే సబ్సిడీ వేరుశెనగ కాయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశంను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.అనంతరం రైతులకు వేరుశెనగ విత్తన కాయాల బస్తాలను అందజేశారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు, వార్డు సభ్యులు,ఆర్‌బికె సిబ్బంది శివ శంకర్, సచివాలయ సిబ్బంది, వాలంటర్లీ, రైతులు తదిత రులు పాల్గొన్నారు.



వేరుశెనగ కాయలు పంపిణీ చేస్తున్న కన్వీనర్,సర్పంచులు,ఎంపిటిసిలు

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు పర్మినెంట్ చేసినందుకు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం

బుక్కరాయసముద్రం జూన్ 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేసినందుకు ఆయనకు రుణపడి ఉంటామని కాంట్రాక్టు ఉద్యోగులు అన్నారు.శుక్రవారం బుక్కరా యసముద్రం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యలయం ఆవరణంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్బంగ ఉద్యోగస్తులు మాట్లడుతూ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తీర్మాణం చేసినందుకు ఆయన చరిత్రలో నిలిచి పోతారు.ఆయనకు మేము ఎల్లపుడు రుణపడి ఉంటామన్నారు.దివంగతనేత స్వర్గీయ డాక్టర్ వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగాలు ఏర్పాటు చేస్తే ఆయన తనయుడు జగనన్న మాకు రెగ్యులరేషన్ చేసి మాజీవితాల్లో వెలుగును నింపారు.టిడిపి అదినేత చంద్రబాబునాయుడుకు ఉద్యోగాలు రెగ్యులరేషన్ చేయాలని ఎన్నిసార్లు కలసి మా కష్టలు చెప్పుకున్నా పర్మినెంట్ చేస్తానని హామీలు ఇచ్చారు అవి కేవలం ప్రకటనల వరుకే పరిమితమ య్యాయి.జగనన్న చెప్పిన మాట ప్రకారం పర్మినెంట్ చేసి చూపించారు.వచ్చే 2024 లో మేమంత కలసి ఆయన గెలుపుకోసం పని చేసి ముఖ్యమంత్రిగా గెలిపించు కుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలూరి రమణరెడ్డి, రాజశే ఖర్‌రెడ్డి, ఎంపీపీ సునీత,జెసీఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మినా రాయణ, వైసీపీ నాయ కులు నందినేని మల్లి,పూల నారాయణ స్వామి, బుల్లే నారాయణస్వామి,కాలవ నారాయణ స్వామి,మడకశిర చంద్ర మో హన్, కాలవ సాయి, ఉద్యో గస్తు లు పారామెడికల్ హెత్త్ అసిసెం ట్లు శివకు మార్,కిరణ్, రాజేంద్రప్రసాద్, రాఘవేంద్ర,జాన్సన్, హరిక్రిష్ణ,విద్య ,ప్రసాద్, ముకుందా, ధనుం జయ్య,శివానంద తదితిరులు పాల్గొన్నారు.



జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగస్తులు

# సాగుఖర్చులకు అనుగుణంగా మద్దతు ధరలు నిర్ణయించాలి

## - తక్కువ మద్దతు ధరలతో రైతులకు కేంద్రం ద్రోహం - రైతు సంఘం అనంతపురం జిల్లా కమిటీ విమర్శ

అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త

రైతులు కష్టపడి పండించిన పంటలకు ఉత్పత్తి ఖర్చులు కంటే తక్కువగా మద్దతు ధరలు ప్రకటించి రైతులకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అనంతపురం జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. వరికి క్వింటాల్‌కు సి+50 శాతం ఫార్ములా ప్రకారం రూ.2707లు ప్రకటించాలని, కానీ ప్రభుత్వం మద్దతు ధర రూ.2,183 ప్రకటి ంచిందని, దీని వల్ల రైతులకు రూ.524 నష్టమని చెప్పారు. వేరుశెన గకు సి2+50 శాతం ప్రకారం రూ.7,411 ప్రకటించాల్సి ఉందని, కానీ ప్రభుత్వం రూ.7,377 ప్రకటించిందని తెలిపారు. దీనివల్ల క్వింటాల్‌కు రైతులు రూ.1,100 నష్టపోతున్నారని అన్నారు. మొక్కజొన్నకి రూ.2,569 ప్రకటించాల్సి ఉండగా, ప్రభుత్వం రూ.2090 ప్రకటించిందని, దీనివల్ల రైతులకు క్విం టాల్‌కు రూ.479 నష్టం జరుగుతుందని అన్నారు. పత్తికి రూ.8,095 ప్రకటించాల్సి ఉందని, కానీ ప్రభుత్వం రూ.6,620 ప్రకటించిందని, దీని పట్ల క్వింటాల్‌కు రూ.1,475 నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2022-23 ధర నిర్ణయంలో నీటిపారుదల ఖర్చులు, ఎరువుల ధరలు తదితరాల పెరుగుదలను పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధరలు పెంచి రైతాంగాన్ని ఆదుకో వాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని కోరారు.

# అనంతపురం క్రికెట్ లీగ్ పోటిలు

అనంతపురం,క్లాకటవర్ జూన్ 9,ప్రభాతవార్త: అనంతపురం ఆర్డిటి మైదానం నందు ఆర్‌డిటి పిడి నరసింహారెడ్డి మ్యాచ్‌ను ప్రారంభించి, బేసిక్స్‌కు కట్టుబడి ఉంటే అది మీ విజయానికి దారి తీస్తుందని క్రీడాకారు లను ఉద్దేశంచి మాట్లాడారు,ఆయనతో పాటు సత్యనారాయణ రాప్తాడు క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులు,కోచ్‌లు ఆర్ కుమార్,శర్మాస్ వలి,జయ భార్గవ్, షోయబ్,ప్రవీణ్, భాను ప్రకాష్,ఎస్ అండ్ సి బోమ్మన్న తదితరులు హాజరయ్యారు. శరవణ స్లగ్గర్స్ మరియు అనంత రైజింగ్ స్టార్స్ మధ్య మ్యాచ్ ఉదయం జరిగింది. టాస్ గెలిచి శరవణ స్లగ్గర్స్ తోలుత బ్యాటింగ్ ఎంచుకున్నారు. శరవణ స్లగ్గర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 126 పరు గులు చేశారు. బ్యాట్స్ మన్ కెఎస్ రోహిత్ రోషన్ 24 బంతుల్లో 30 పరు గులు, ఎం భువనేశ్వర్ 42 బంతుల్లో 21 పరుగులు,విక్కి విక్రమ్ 13 బంతు ల్లో 15 పరుగులు చేశాడు. అనంత రైజింగ్ స్టార్స్ బౌలర్లు ఎంకె లోహిత్ సాయి కిషోర్ 5/27, అర్జున్ టెండూల్కర్ 1/19. ప్రమోద్ కోహ్లి 1/23,అ నంతర ం అనంత రైజింగ్ స్టార్స్ 16.3 ఓవర్లలో 10 వికెట్లు కోల్పో యి 84 పరుగులు చేశారు. బ్యాట్స్‌మెన్ బి.ప్రశింత్ 22 బంతుల్లో 18 పరుగు లు,జి.భార్గవ్ రాజు 23 బంతుల్లో 18 పరుగులు,ఎస్ఎండి కమిల్ 14 బంతుల్లో 10 పరుగులు చేశారు. శరవణ స్లగ్గర్స్ బౌలర్లు జి.మల్లికార్జున 4/13,చంద్రశేఖర్ 3/10,డి. సాయి వినయ్ 1/3 వికెట్లు తీశారు. శరవణ స్లగ్గర్స్ 42 పరుగుల తేడాతో విజయం సాధించింది.జి.మల్లికార్జునకు మ్యాన్ ఆప్ ది మ్యాచ్ అవార్డును ఉమా మహేశ్వర్,ఉమా మహేశ్వర్ గ్యాస్ గోడౌన్‌లు ప్రదానం చేశారు. మధ్యహ్నం కోగాటం వారియర్స్ మరియు స్పా ర్టాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. కోగా టం వారియర్స్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 160 పరుగుల చేశారు. బ్యాట్స్‌మన్ కెహెచ్ వీరారెడ్డి 37 బంతుల్లో 50 పరుగులు, బిఎస్ వినయ్ కుమార్ 25 బంతుల్లో 36 పరుగులు చేశారు.బౌలర్లు ఎం. దీపక్ 2/35. స్పార్టాన్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టపోయి 156 పరుగు సాధించారు. బ్యాట్స్‌మెన్ రేవంత్‌రెడ్డి 29 బంతుల్లో 35 పరుగుల, జె.కృష్ణ 29 బం తుల్లో 41 పరుగులు, పి.గిరి నాథ్‌రెడ్డి 24 పరుగులు చేశారు. బౌలర్లు బి.సంతోష్ 2/25,ప్రదీప్‌రెడ్డి 2/34 కోగాటం వారియర్స్ 4 పరు గుల తేడాతో విజయం సాధించారు.మ్యాన్ ఆప్‌ది మ్యాచ్ అవార్డును బి.సం తోష్ కుమార్‌కు సూపర్ వైజర్ శ్రీధర్,వయో జన విద్య ప్రదానం చేశారు. కోచ్‌లు శర్మాస్ వలి, హరినాథ్‌రెడ్డి ,నరేష్, ప్రవీణ్,భాను ప్రకాష్, షోయబ్, భార్గవ్, దాదా ఖలందర్ ఎస్ అండ్‌సి బొమ్మన్న,ఆర్ కుమార్ తిలకిం చి ఎర్పాట్లు చేశారు. శనివారం జరిగే మ్యాచ్‌లు ఉదయం శరవణ స్లగ్గర్స్ మరియు కోగాటం వారియర్స్.మధ్యాహ్నం అనంత రైజింగ్ స్టార్స్ మరియు స్పార్టాన్స్



మ్యాచ్‌ను ప్రారంబిస్తున్న దృశ్యం



మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డులను అందిస్తున్న దృశ్యం

## నూతనంగా భాధ్యతలు చేపట్టీన అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయండి

అనంతపురం రూరల్, జూన్ 09 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన వై. పుల్లయ్య, మరియు ఈఓ ఆర్‌డిగా భాధ్యతలు చేపట్టీన మాధవి ఇద్దరు మండల అభివృద్ధికి కృషి చేయాలని మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఆకుతోటపల్లి ఎంపి టిసి కెపి.సోమశేఖర్‌రెడ్డి, సర్పంచులు శీలకశారదఆది నారాయణ రెడ్డి, క్రిష్ణయ్య, సావిత్రి శ్రీనివాసులు,క్రిష్ణారెడ్డి, గంగా ధర్‌రెడ్డి కోరారు. అనంత రూరల్ మండల ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన వై.పుల్ల య్యను ఆయన చాంబర్‌లో వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాంను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నూతనంగా భాధ్యతలు చేపట్టీన ఎంపిడిఓ మరియు ఈఓ ఆర్‌డి ఇద్దరు అధికారులు రూరల్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని వారిని కోరారు.



ఎంపిడిఓకు ఈఓఆర్‌డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

## మా సమస్యలను పరిష్కరించండి

### - డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ వీరబ్బాయికి వినతి

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

జిల్లా ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో వైద్య అండ్ ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కంటింజెంట్ ఉద్యోగులకు జిఓ 549, తేది 26.10. 2019 ప్రకారం నెలకు 16వేల రూపాయలు వేతనాలు చెల్లించాలని డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ వీరబ్బాయిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. అదే విధంగా దాదాపు 25 నుంచి 30 సంవత్సరాలుగా పిహెచ్‌లలో కంటింజెంట్ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే పెంచిన జీతాలు వెంటనే చెల్లించాలని జిల్లా ఎన్జీఓ సంఘం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బి.చంద్రశేఖర్‌రెడ్డి, డి.చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.జమీలాబేగం, ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు యు.కుళ్లాయప్ప, నాయకులు గోసేపీరా, నాగభూషణం, పెద్దన్న, తోపాటు కంటిన్‌జెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ వీరబ్బాయికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, జూన్ 09 ప్రభాతవార్త

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర ఆద్వర్యంలో పట్టణంలోని ఆర్‌బీకే నందు శుక్రవారం మండలస్థాయి అగ్రి అడ్వజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సేవలపై రైతుల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటినీ ఆర్బీకేల ద్వార రైతుల ధరికి చేరుస్తోందని తెలిపారు. వ్యవ సాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ పంటలకు అవసరమైన ఎరువులను సకాలంలో అందజేయాలని ఆదేశించారు. గుత్తి ఏడిఏ వెంకట రాముడు మాట్లాడుతూ అర్బీకేల ద్వార రైతులకు అందించనున్న సేవలను వివరించారు. రైతులను చిరుదా న్యాలను ప్రోత్స హించాలని కోరా రు. వేరుశెనగ విత్తన పం పిణీ, ఫర్టిలైజర్స్ వాటి లభ్యత గురించి వివరిస్తూనే వాటిని ఆర్బీకేల ద్వార పంపిణీ చేయాల న్నారు. మినీ ట్రాక్టర్లు, ట్రాక్టర్ మోటార్స్ ఇవ్వాలని, పత్తిపంట ఇన్సూరెన్స్ అంది ంచాలని రైతులు ఏడిఏను కోరా రు. అనంతరం వ్యవసాయశాక కార్యక్రమాలపై ఆర్బీకే సిబ్బందితో సమీక్ష నిర వ్వహించారు. ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, ఏఈఓ శ్రీనివాసరావు, ఏఎబి బోర్డు సభ్యులు శ్రీనివాసులు, నారాయణస్వామి, నారపరెడ్డి, రైతులు రమేష్, కుళ్ళాయప్ప, మస్తానయ్య, రఘు, ఆర్బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుత్తి ఏడిఏ వెంకటరాముడు

## సిహెచ్‌సిని తనిఖీ చేసిన ట్రైనీకలెక్టర్లు..డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ



రోగులతో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్లు



సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ సుజాత

శింగనమల, జూన్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు నాగజ్యో తి, కృష్ణ నాయక్, కేశవర్దన్‌రెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ సుజాతలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులను కలిసి వారికి అందుతున్న సేవలు, ఓపి, ఐపి ఆపరేషన్ వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రమణానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి మీకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగితెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. నాడు నేడు కింద కొత్తగా నిర్మించిన భవనాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ చేసిన వారిలో ఆసుపత్రి ఫార్మాసిస్ట్ ఉమా, హెడ్‌నర్సు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా సారయ్య

**అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా సారయ్యను నియామిస్తూ ప్రభుత్వం ఈనెల 6న ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈడీగా పనిచేస్తున్న ప్రభాకర్‌రావును మాతృశాఖ అయిన ఉన్నత విద్య ( అనంతపురం ఆర్ట్స్ కళాశాల లెక్చరర్)గా బదిలీ చేయడం జరిగింది. ఈయన స్థానంలో నెల్లూరు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పనిచేస్తున్న సారయ్యను అనంతపురం జిల్లా ఈడీగా ప్రభుత్వం బదిలీ చేసింది. నూతన ఈడీ బాధ్యతలు స్వీకరించడానికి శుక్రవారం అనంతపురం జిల్లా కలెక్టర్‌ను కలిసి బాధ్యతలు స్వీకరించారు.

## నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టిపిఓ) పి.శిరీష విధులలో చేరిక



బాధ్యతలు స్వీకరిస్తున్న టిపిఓ పి.శిరీష

అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (పిటిఓ)గా నియమితులైన పి.శిరీష శుక్రవారం విధులలో చేరారు. నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జి.రమణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టు అందజేశారు.

CHANGE OF NAME

I, SURATHKAL RAMDAS DINESH KUMAR (old name) S/O SURATHKAL RAMDAS, H No. 2-33, Bazaar Street, New peta, Near head post office, Chandragiri, Tirupathi-517501. Changing my name from SURATHKAL RAMDAS DINESH KUMAR (old name) to SURATHKAL RAMA DINESH KUMAR (new name). Henceforth, I am being called as SURATHKAL RAMA DINESH KUMAR for all purposes.

04ATP09_04ATP09.qxd 09-06-2023 PM 10:59 Page 1



## గ్రూపు రాజకీయాలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

### - తేదేపా నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్
### - భవిష్యత్తుకు గ్యారంటీ నియోజకవర్గం చర్చా వేదికలో బికె.పార్థసారథి


మాట్లాడుతున్న బికె.పార్థసారథి


మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్

పెనుకొండ, జూన్ 9 ప్రభాతవార్త

.గ్రూపు రాజకీయాలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలుగుదేశం పార్టీ పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం పెనుకొండ నియోజకవర్గం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ నియోజకవర్గ స్థాయి చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పార్టీ కార్యకలాపాలను అందరూ కలిసికట్టుగా చేయాలని ఆయన సూచించారు. గ్రూపు రాజకీయాలు వదిలెయ్.. పార్టీ అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో మన పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే వారిని శిక్షించేందుకు పార్టీ పెద్దలు వెనకడుగు వేయరని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిధిలోని ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలని ఆయన కోరారు. పార్థసారథి మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి సైకో పాలనను రాష్ట్ర నుంచి తరిమి కొట్టాలన్నారు. మన భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మినీ మేనిఫెస్టోను నియోజక వర్గం లోని గ్రామ, గ్రామా ల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలు కోరారు. ప్రజలకు మేనిఫెస్టో గురించి వివరించాలని ఆయన సూచించారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల పోరాటం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి చిన్నప్పయ్య, మునిమడుగు వెంకట్రాముడు, కేశవయ్య, కృష్ణ మూర్తి, నరహరి, గిరిధర్ గౌడ్, హుజు ర్ఖాన్, జావీద్, సోమశేఖర్, అశ్వర్థనా రాయణ, సిద్ద లింగప్ప, సిద్ద య్య, రవిశంకర్, సత్య నారాయణ, అనసూ యమ్మ, అనురాధ, నియో జకవర్గం పరిధిలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

### - మహానాడు మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలి - భవిష్యత్తుకు భరోసా పేరుతో టీడీపీ ప్రజల ముంగిట
### - రాష్ట్రంలో అరాచక పాలన - తీవ్ర వ్యతిరేకతను మూట కట్టుకున్న వైసీపీ
### - టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో కాలవ ప్రకటన


మాట్లాడుతున్న మాజి మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం,జూన్ 9,ప్రభాతవార్త: రానున్న తెలుగుదేశం పాలనలో సంక్షేమ పథకాలు ఆపివేస్తారని దుష్ప్రచారం చేస్తున్నారు.వీటిని రాష్ట్ర ప్రజలు నమ్మవద్దు అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రకటించారు.టీడీపీ కార్యలయంలో ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇటీవల మహానాడులో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు,కార్యకర్తలను కోరారు.వెనుకపడిన రాయలసీమ అభివృద్ధిపై కడపలో యువనేత నారా లోకేష్ చేసిన డిక్లరేషన్ అంశాలను కూడా ప్రచారం చేయాలన్నారు.ఆరాచక పాలన ద్వారా తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డిని చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.టీడీపీ వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలను నిలిపివేస్తారన్న వైసీపీ నాయకుల దుష్ప్రచారానికి మినీ మ్యానిఫెస్టోతో చంద్రబాబు తెరదించారని చెప్పరు.దొంగ ఓట్లు పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పర్వీన్ తాజ్, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జిల్లా ఉపా ధ్యక్షులు నాగల్లీ రాజు,మండల కన్వీనర్లు లాలేప్ప, హనుమంతరెడ్డి, బలరామిరెడ్డి,గిరి మల్లప్ప, క్లస్టర్ ఇంచార్జ్‌లు కాతలూరు మోహన్‌రెడ్డి, ధనుంజయ, కిషన్‌రెడ్డి, ఆనంద్‌రాజ్, మారుతి,గొల్ల నాగరాజు, పోరాళ్ళ పురుషోత్తం ,ఇనాయత్ ,కాలవ సన్నన్న,కౌన్సిలర్ ప్రశాంతి,మాజీ వైస్‌చైర్మన్ గాజుల వెంకటూశులు, వేణు,బంగి శంకర్,భోజ రాజ్,గిరిధర్,నాయకుడు సోము,సర్పంచ్ ఆశోక్, మల్లేషప్ప తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు మంచి చేయాలన్నదే సియం జగన్ లక్ష్యం

### - గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే


లబ్దిదారులకు పథకాలు గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే


ఎమ్మెల్యే సిద్దారెడ్డికి దుశ్శాలువతో సత్కరిస్తున్న కరే రవిశంకర్

నల్లచెరువు, జూన్ 9, ప్రభాతవార్త:

మండలంలోని నల్లచెరువు-1 గ్రామ సచివాలయం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రారంభించి సచివాలయం పరిధిలోని ప్రతి క్లస్టర్ నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి గడపను సందర్శించి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసు కొని అక్కడే గల ప్ర భుత్వ అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు వచ్చిన కొన్ని సమస్యలు...పొజిషన్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధి రెవెన్యూ అధికారులతో మాట్లాడి అర్హత కలిగినవారికి సర్టిఫికెట్స్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. సిమెంట్ రోడ్లు మరియు డ్రైన్‌లు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు వేయించాలని ఎమ్మెల్యే కు తెలపగా సంబంధిత ఇంజనీర్‌తో మాట్లాడి అవసరమైన చోట విద్యుత్ స్థంబాలు వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నల్లచెరువు -1 గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

జగనన్న ఆనాడు తన సుధీర్ఘ పాద యాత్రలో ఏవైతే ప్రజలకు హామీ ఇచ్చారో వాటిని తూచా తప్పకుండా అధికారం లోకి వచ్చిన తర్వాత గడిచిన నాలుగు సంవత్సరాల కాలవ్యవధిలో 98.55 శాతం పైచిలుకు హామీలను అమలుపరిచి ప్రజలకు చేరువ చేశారన్నారు. లబ్ధిధారుడు ఏ కులం, ఏ మతం, ఏ పార్టీకి చెందిన వారు అని చూడకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను వారి ఇంటివద్దకే చేరవేయడం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థలను, వాలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి దాదాపు 4 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారని, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు చేరవేశారన్నారు. ఒకనాడు కులధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం వంటి వాటిని పొందాలంటే రోజుల తరబడి మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, నేడు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ ఇంటి వద్దనే సేవలను అందజేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న పాలనను యావత్ దేశం మొత్తం చూసే విధంగా ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని తెలిపారు. ప్రజల కోసం ఇన్ని చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి మరెన్నో కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రజలంతా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, ఎంపిపి లు రమణారెడ్డి, వైస్ ఎంపిపిలు నారాయణస్వామి, బిసి స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, కోఆప్షన్ సభ్యులు బట్టి హైదర్‌వలి, అగ్రికల్చర్ సలహాదారులు ముస్తఫా, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, సద్దపల్లి సుమియా, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు రాజశేఖర్, డైరెక్టర్ ఆదిమూర్తి, సర్పంచ్‌లు పంచరత్నమ్మ, శ్రీనాథ్‌రెడ్డి, యూసుఫ్, పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ, లోటరీ మౌలాలీ, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఆలయ చైర్మెన్ ఆనంద్‌రెడ్డి, నజీర్, నాగభూషణ యాదవ్, పోరెడ్డి వెంకటరెడ్డి, సానె హరినాథ్‌రెడ్డి, పోరెడ్డి చెన్నకేశవరెడ్డి, గోవింద్‌రెడ్డి, సూరి, కరివేపాకు శంకర తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనంతను సత్కరించిన ఎమ్మెల్సీ యేసురత్నం


ఎమ్మెల్యే అనంతతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యేసురత్నం

అనంతపురం సిటీ, జూన్ 9 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యే చంద్రగిరి యేసురత్నం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ యేసురత్నం, వడ్డెర సంఘం నేతలతో కలిసి అర్బన్ ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో వడ్డెర్లకు అత్యధిక కార్పోరేటర్ స్థానాలను కేటాయించినందుకు ఎమ్మెల్యే అనంతకు ఎమ్మెల్సీ యేసురత్నం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డెర్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వైసీపీ కార్పోరేటర్లు సంపంగి రామాంజినేయులు, రాధకృష్ణ, వైసీపీ నేతలు మల్లెల వేణుగోపాల్, గోగుల పుల్లయ్య, వడ్డెర సంఘం నేతలు పాల్గొన్నారు.

## 2024 వరకు నేనే ఇన్‌చార్జ్

### - స్పష్టం చేసిన ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్


మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, జూన్ 9 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గంలో కొంతకాలంగా వైసిపిలో శరవేగంగా పరిణామాలు మారుతున్న క్రమంలో ప్రస్తుతం నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా వున్న ఎంఎల్‌సి మహమ్మద్ ఇక్బాల్ 2024 వరకు తానే హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా వుంటానని స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ప్రభాతవార్త ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ సైవిధంగా సమాధానం ఇచ్చారు. ముఖ్యంగా హిందూపురం నియోజకవర్గంలో పెండింగ్‌లో వున్న అభివృద్ధి పనులు రాబోయే మూడు నెలల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు. మున్సిపాలిటీ, రూరల్ మండలాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని అంతేకాకుండా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా ఎంఎల్‌సి అన్నారు.

## బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బి.నాగేంద్ర


జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర


బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకుంటున్న నాగేంద్ర అభిమానులు

బళ్లారి, జూన్09, ప్రభాతవార్త ; బళ్లారి రూరల్ క్షేత్రం ఎమ్మెల్యే, రాష్ట్ర యువజన సేవలు, క్రీడాశాఖ, గిరిజనసంక్షేమశాఖ మంత్రి బి.నాగేంద్రకు బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాలో అభివృద్ధిపర్వం మొదలవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగేంద్ర అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారంనాడు వివిధ జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రులుగా నియమిస్తూ ప్రభుత్వం మంత్రుల జాబితాను ప్రకటించింది. బళ్లారి జిల్లాకు చెందిన సంతోష్‌లాడ్‌ను దార్వాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమించారు. దార్వాడ జిల్లా కలఘటగి క్షేత్రం నుంచి సంతోష్‌లాడ్ ఎమ్మెల్యేగా గెలిచినా ఆయన జన్మస్థలం సండూరు కావడంతో బళ్లారి జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించేందుకు ఆసక్తి చూపారు. బళ్లారి రూరల్ క్షేత్రం నుంచి ఎన్నికలబరిలో అప్పటి బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న బి.శ్రీరాములుపై పోటీ చేసి 29 వేల పై చిలుకు ఓట్ల ఆధిక్యతతో గెలుపొంది రాష్ట్రస్థాయిలో బీజేపీ స్టార్ లీడర్‌గా ఉన్న శ్రీరాములును ఓడించిన ఘనతను దక్కించుకున్నారు. దీంతో సిద్ధరామయ్య కొలువులో నాగేంద్రకు మంత్రి పదవి వరించింది. తాజాగా జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలు ఆయా మంత్రులకు అప్పగిస్తూ శుక్రవారంనాడు రాష్ట్ర ప్రభుత్వపు ఆధీన కార్యదర్శి మల్లినాథ్ జారీ చేసిన ప్రకటనలో నాగేంద్రకు బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమించారు. దీంతో నగరంలో నాగేంద్ర అభిమానులు, పార్టీ శ్రేణులు స్థానిక రాయల్ సర్కిల్‌లో చేరుకొని బాణసంచా పేల్చి పరస్పరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. మంత్రి నాగేంద్రకు జిల్లా బాధ్యమంత్రిగా అవకాశం కల్పించడంతో జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా అమలయ్యేలా కృషి చేస్తారని నాగేంద్ర పనితీరు పట్ల ఇప్పటికే రూరల్ క్షేత్రంలో ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఇప్పుడు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తమ క్షేత్రంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతారని, తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక సౌలభ్యాల కల్పనకు సంబంధించి మంత్రి నాగేంద్ర ఎన్నో యోజనలు రూపకల్పన చేశారని, ఇప్పుడు వాటిని కార్యరూపంలోకి తీసుకొస్తారని, రూరల్ క్షేత్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పునాదులు కాదు నిర్మాణాలు చేపట్టండి

### - వారంరోజుల్లో కట్టడాలు లేవంటే పట్టాలు తొలగించండి - జగనన్న కాలనీ పరిశీలనలో కలెక్టర్ ఆదేశాలు



బిసలమానేపల్లిలో జగనన్న కాలనీని పరిశీలిస్తున్న కలెక్టర్

లేపాక్షి, జూన్ 9 ప్రభాతవార్త

పేదల కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి విలువైన ప్రభుత్వ స్థలాలను అందచేస్తే నిర్మాణాలు ఎందుకు చేయలేదని, పునాదులు కాదు నిర్మాణాలు చేపట్టాలని వారం రోజుల్లో కట్టకపోతే పట్టాలు తొలగించాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం బిసలమానేపల్లిలోని లేఅవుట్ వద్ద వున్న జగనన్న కాలనీని సబ్ కలెక్టర్ కార్తీక్‌తో పాటు ఆయన పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల అధికారులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు ఎందుకు నిర్మించుకోలేదని ఆరా తీశారు. విలువైన స్థలాలు పట్టాలుగా తీసుకుని కనీసం పునాదులు కూడా వేయకుండా నిర్లక్ష్యం చేసిన వారి పట్టాలను వెంటనే తొలగించాలని, చూడడానికి పునాదులు వేసిన వారిని కూడా వారం రోజుల్లో పూర్తిస్థాయి నిర్మాణాలు చేయకపోతే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం లబ్దిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాల మౌలిక సదుపాయలు కల్పించినప్పటికి నిర్మాణాలు చేసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఏవైనా సమస్యలు వుంటే అధికారులతో పనులు చేయించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు, ఎంపిడిఓ నరసింహా నాయుడు, విద్యుత్‌శాఖ ఎఇ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఎఇ వాసంతి, సచివాలయం ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుది విజన్ 420 - మాయలపక్కీరు హామీలు - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి


ప్రజలతో ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూన్ 9 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు 70 సంవత్సరాల వయసులో అలవికాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఆయన విజన్ కాస్తా 420లాగా వుందని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. మండలంలోని బసినేపల్లితాండా, వెంగన్నపల్లి గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా కలియతిరిగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఫించన్లు, ఆసరా, ఇన్‌ఫుట్ సబ్సిడీ, రైతుభరోసా, విద్యాదీవెన, అమ్మఒడి, డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ, తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. పక్కా ప్రణాళికాబద్ధంగా జగన్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి పథకాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామి ఇచ్చారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విశాలాక్షి, తహశీల్దార్ మహబూబ్‌బాష, ఎంపిడిఓ శ్రీనివాసులు, గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య యాదవ్, రామరంగారెడ్డి, గోపాల్‌రెడ్డి, లాలు, కృష్ణ, జగన్, రాము, కౌనిలర్లు శివరాం, వరదరాజులు, ఫారుక్, రమణ, సర్పంచులు గురుమస్తాన్, చితంబరి, గోపాల్, లక్ష్మీకాంతరెడ్డి, తిమ్మారెడ్డి, షఫి, జిల్లా నాయకులు సుభాష్‌రెడ్డి, రంగస్వామి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ఆదాయాన్ని పెంచు సరికొత్త సాంకేతిక చర్యలకు శ్రీకారం చుట్టాలి

### - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి - ఘనంగా వ్యవసాయ కాలేజీ వార్షికోత్సవ వేడుకలు


కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జోన్ 9న జరిగిన కళాశాలవేడుకలు అంబరాన్ని అంటాయి. కళాశాల వేడుకలు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కళాశాల అసోషియేట్ డీన్ గత సంవత్సరం కళాశాలలో జరిగిన కార్యక్రమాలు, అభివృద్ది గురించి నివేదించారు. విద్యార్థుల పట్టభద్రులు అయ్యాక రైతులకు ఉపయోగకరంగా జీవించి, రైతు యొక్క ఆదాయం పెంచే సరికొత్త సాంకేతిక చర్యలు చేపట్టాలని శ్రీబాలాజీ విద్యా సంస్థల అధినేత, స్థాపకులు పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. విద్యా సంస్థల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులను గౌరవిస్తూ, రైతులకు సేవ చేయడం మన చేతుల్లో ఉంది అంటూ విద్యార్థులను కళాశాలను, కోర్సును ఎన్నిక చేసుకున్నందుకు అభినందించారు. ముఖ్య అతిథి అయినటువంటి శంకర్‌రెడ్డి, రిటైర్డ్ డిజిపి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో, ఆటలలో కూడా చురుకుగా ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు మోడల్స్, సంప్రదాయ దుస్తులలో హాజరయ్యారు. జూనియర్లు, సీనియర్లు తేడా లేకుండా అందరూ కలిసి చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలు వురు విద్యార్థులు ర్యాంప్ వాక్ చేసి ఆకట్టుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు తమలో ఉన్న ప్రతిభ పాటాలను ప్రదర్శించి అందరినీ మెప్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, చైర్మన్ డా.పల్లె వెంకటకృష్ణ కిషోర్‌రెడ్డి, రిటైర్డ్ డిజిపి శంకర్‌రెడ్డి, అతిథులుగా డాక్టర్ సహదేవరెడ్డి, ప్రధాన శాస్త్ర వేత్త, రేకుల కుంట డాక్టర్ పద్మలత, ప్రధాన శాస్త్ర వేత్త రెడ్డిపల్లి, కళాశాల బోధన, భోధనేతర సిబ్బందితోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు


జగనన్న కాలనీని పరిశీలిస్తున్న కలెక్టర్

హిందూపురం టౌన్, జూన్ 9 ప్రభాతవార్త

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొటిపి జగనన్న లేఅవుట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికి సొంత ఇళ్లు ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న పేదలందరికి ఇళ్ల పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణంలో మరింత పురోగతి సాధించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. లబ్దిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకునేలా అధికారులు రుణాలు ఇప్పించాలని అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలని ఆయన తెలియచేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఇందుకోసం అధికారులు సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన సూచించారు. సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్థాయి నుండి జిల్లా అధికారి స్థాయి వరకు ప్రతి ఒక్కరికి లక్ష్యసాధన దిశగా ప్రణాళికలు వుండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్, హిందూపురం తహశీల్దార్ హసీనా సుల్తానా, మండల సర్వేయర్ శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లౌకిక వాదానికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ వైసీపీ

( మొదటి పేజీ తరువాయి ) పరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో 98 శాతం ప్రజలకు మేలు చేస్తుంతే రెండు శాతం ప్రజలకు సాంకేతిక కారణాల వల్ల ఆయా పథకాలు అమలు కాకుంటే ప్రతిపక్ష పార్టీలు ఆ రెండు శాతం ప్రజలను సాకుగా చూపుతూ విష ప్రచారాలకు తెరలేపుతున్నారన్నారు. మనం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రధానంగా ముస్లిం మైనార్టీ అభ్యున్నతికోసం నాడు దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి 4 శాతం రిజర్వేషన్లను అందించడం వల్ల నేడు ఎందరో ముస్లిం యువతి, యువకులు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. అదే విధంగా తండ్రి అడుగు జాడల్లో ముఖ్యమంత్రి జగన్ నడుస్తూ ముస్లింల సంక్షేమానికి నాలుగేళ్ల పాలనలోనే రూ.11,896 కోట్లు నిధులు విడుదల చేశారని, అదే చంద్రబాబు ఐదేళ్ల పాలనలో రూ.2,665 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, దీనిని బట్టే ముస్లింల పట్ల ఎటువంటిచిత్త శుద్ధి ఉందో తెలియజేస్తోందన్నారు. వైసీపీ పాలనలో జరిగిన మంచిని ప్రతి మైనార్టీ కుటుంబానికి వివరించాల్సిన బాధ్యత ప్రతి వైసీపీ కార్యకర్తపైన ఉందన్నారు. టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు మైనార్టీ వయతిరేకులైన బిజెపి పొత్తుకోసం తహతహలాడుతున్నారని, అందులో భాగంగానే ఇటీవల ఢిల్లీకి వెళ్లికేంద్ర హోం మంత్రితోపాటు బిజెపి జాతీయ అధ్యక్షుడుని కలిశారని గుర్తు చేశారు. గతంలో కూడా నాలుగేళ్లపాటు బిజెపితో కలిసి అధికారం పంచుకున్న చంద్రబాబునాయుడు నేడు మైనార్టీల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికల సందర్భంలో 2018 ఎన్నికల్లో మైనార్టీ నేతలు ప్రచారాన్ని ప్రారంభించారని, 2024 ఎన్నికల సందర్భంగా నేడు మరోమారు వైసీపీ మైనార్టీ నేతలే తమకు జరిగిన మేలును మైనార్టీల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతూన్నరన్నారు. అందులో భాగంగా నేటి నుంచి రానున్న ఎన్నికల వరకు ముస్లిం మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి రాజకీయ గుర్తింపును ప్రతి మైనార్టీకి వివరించి రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో వైసీపీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. హర్‌దిల్‌మే వైఎస్‌ఆర్ హం సబ్ జగన్‌కే సాత్ ప్రచార కార్యక్రమంలో ప్రతి ముస్లిం భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా నేటి నుంచి నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలచేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గౌస్‌బేగ్, వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్‌పీరా, మహిళా విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మునీరా బేగంతోపాటు ముస్లిం మత పెద్దలు కార్పోరేటర్లు, మైనార్టీనేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో కనీస మౌళిక సదుపాయాలను మెరుగుపరచండి

( మొదటి పేజీ తరువాయి ) కార్యక్రమంలో వసతి గృహాల్లో అడ్మిషన్లు కావాలని ఏ ఒక్క దరఖాస్తు రాకుండా చూడాలన్నారు. త్రాగునీరు, లైట్లు, ఫ్యాన్‌లు, కిటికీలకు వైస్‌మెస్, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్, విద్యుత్ సరపర, హాస్టళ్ళలో పరిసరాల్లో ముళ్ళ చెట్లు పొదలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, పిల్లల మంచాలు, డైనింగ్ హాలు తదితర వాటిని శుభ్రంగా తీర్చిదిద్దే విధంగా చూడాలని, ఆహారం విషయంలో నూతన మెనూ ఖచ్చితంగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. వైద్యసిబ్బంది ద్వారా హాస్టళ్ళలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖఅధికారి శివరంగ ప్రసాద్, వెనుకబడిన తరగతుల సాధికారత అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రాం, సహాయ సంక్షేమ అధికారులు, వసతిగృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ నెట్టికంటుని సేవలో రాష్ట్ర సమాచార కమీషనర్


శ్రీ నెట్టికంటుని సేవలో రాష్ట్ర సమాచార కమీషనర్ కట్ట జనార్ధన్‌రావు తదితరులు.

గుంతకల్లు, జూన్ 02 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామివారిని శుక్రవారం రాష్ట్ర సమాచార కమీషనర్ కట్ట జనార్ధన్‌రావుతో పాటు పలువురు సిబ్బంది దర్శించుకున్నారు. ఈమేరకు ఆలయ సాంప్రదాయబద్ధంగా దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం దేవస్థాన ఒకు ఆయనను స్వాగతించారు. ఈక్రమంలో శ్రీవారి మూలవరుల దర్శనంలో భాగంగా ఆలయ ప్రాకార ప్రదక్షిణలు గావింపుతో ఆయన వంశ గోత్రనామములతో శ్రీవారికి కుంకుమార్చనల ప్రత్యేక పూజలతో మంగళహారతి నిర్వహించారు. తదుపరి ఆయనకు శ్రీవారి ఆశీస్సుల నడుమ శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను వితరణగా అందచేశారు.